# కోడెంది మొరెంబ

మల్లాది లక్ష్మి

**వెంకటా** చలపతి బి. కామ్. పానయి బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. వయను పాతిక లోపే అయినా, మనిషి మాత్రం చాలా పాత కాలం వాడు. భావాలన్నీ పాత చింతకాయ వచ్చడి భావాలు. వూజా వునస్కారాలు, మడి ఆచారాలు, మూఢ నమ్మకాలు, అతి జాగ్రత్తలూ - ముగ్గురు వితంతువుల చేతి కింద పెరగ బట్టేమో అతనికి ఇవన్నీ అలవడ్డాయి. తల్లి రమణమ్మ, మేనత్త జానకమ్మ, నాయనమ్మ వర్ధనమ్మల గారాల వట్టి చలవతి.

అందరితోనూ అంటీ అంటనట్లుండే చలవతికి ఉన్న ఒకే ఒక ముఖ్య స్నేహితుడు రామ్ కుమార్. వాళ్ళిద్దరూ ఏ విషయంలోనూ ఏకీభవించరు. అందుకేనేమో ఒకరంటే ఒకరికి అండర్ స్టాండింగ్ ఉంది. అన్ని విషయాలూ ఫ్రీగా చర్చించుకునే నఖ్యతా, నన్నిహితత్వం ఉన్నాయి. అలాగే ఆ రోజు కూడా నంభాషణ మొదలయింది.

"మీ ఇంటికి రావాలంటే బాధగా ఉంది. మీ పెద్ద వాళ్ళను మరీ ఏడిపించుకు తింటున్నావు. మీ నాయనమ్మ నీ పెళ్ళి చూడాలని అంత కలవరిస్తూ ఉంటే నీవు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం నాకేం బాగా లేదు" అన్నాడు రామ్ కుమార్. అతనికి అసలు చలవతి ఇంటికి రావాలంటే భయంగా ఉంది. ముగ్గురాడవాళ్ళూ అతనితో తమ బాధలు ఏకరువు పెట్టుకుంటున్నారు. స్నేహితుడి విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదని దులిపేస్తున్నారు.

విననట్లు మొహం తిప్పుకున్నాడు చలవతి. అయినా వదల్లేదు రామ్ కుమార్.

"పోయిన వారం నీవు చూసిన డాలీ అనే అమ్మాయి చాలా బాగుందట కదా! బి. ఎ. పానయిందట. ఎందుకు వద్దన్నావు చెప్పు?" నిలదీశాడు.

"అందుకే వద్దన్నాను" విసుగ్గా అన్నాడు చలవతి.

"ఏదో వీళ్ళ బలవంతం మీద పోయి చూశానే కాని ఆ డాలీ అన్న పేరు వింటేనే చికాకు అనిపించింది నాకు. ఈ కాలపు డాలీలు, బేబీలు నాకు వద్దు. గ్రాడ్యుయేట్లు అనలు వద్దు."

విస్తుపోయాడు రామ్ కుమార్. "పేరులో ఏముందిరా, పెళ్ళయ్యాక నీవు కావాలంటే పేరు మార్చుకోవచ్చుగా! అయినా గ్రాడ్యుయేట్ కాని పిల్లలు దొరుకుతారంటావా, నీ కనలు ఈ కాలంలో? గ్రాడ్యుయేట్ ఎందుకొద్దో చెప్పు."

"చదువుకున్న ఆడ పిల్లలంటే నాకు నదభిప్రాయం లేదు."

చలవతి నోరు నొక్కేశాడు రామ్ కుమార్. "బాబ్బాబూ, పెద్దగా అనకు. మా చెల్లెళ్ళు విన్నారంటే ఇద్దరినీ కలిపి చెప్పుచ్చుక్కొడతారు."

"అదే నేననడం కూడా. చదువుకున్న ఆడ పిల్లలకు అహం ఎక్కువ, అణకువ తక్కువ. మడి కట్టుకుని మా అమ్మకు వంట చేసి పెడతారంటావా?

జవాబివ్వలేకపోయాడు రామ్ కుమార్.

"పైగా ఈ సిటీ సీతాకోక చిలుకలను చూసి చూసి విసుగెత్తిపోయింది. బ్లీచ్డ్ ఫేసెస్సూ, ట్రిమ్డ్ అయిబ్రోసూ, పెయింటెడ్ నెయిల్సూ, లిప్‌స్టిక్ పెదాలూ, మస్కారా కళ్ళూ, స్టిక్కర్ బొట్లూ - అందరూ దాదాపు ఒకేలా సెల్యులాయిడ్ బొమ్మల్లా ఆర్టిఫిషియల్‌గా ఉంటారు. నాకు ఇలాంటి పిల్లలు వద్దు. అందం లేకపోయినా ఫరవాలేదు, నహజంగా, నంసార వక్షంగా ఉంటే చాలు." ఆవేశంగా అన్నాడు చలవతి. దిగులేసింది రామ్ కుమార్‌కు. "అంటే నీకు ఈ జన్మలో పెళ్ళి అయ్యే యోగం లేదన్నమాట! అజన్మ బ్రహ్మచారిగా ఉంటూ ఆ ముసలి వాళ్ళచేత చచ్చేంత వరకూ చాకిరీ చేయించుకుంటూనే ఉంటావన్నమాట!"

అయినా ఫరవాలేదన్నట్లుగా, పొగరుగా తల ఎగరేశాడు చలవతి.

** ** **

రామ్ కుమార్ అలా అన్న మూడు నెలలకే చలవతికి కల్యాణఘడియ వచ్చింది.

వెంకట నాగరత్న శేష కుమారిని డాక్టర్ రావు గారి ఇంట్లో చూశాడు చలవతి. ఆ రోజు డాక్టర్ గారి కొడుకు అనంత్ వుట్టిన రోజు. ఆ సాయంత్రం డాక్టరు గారి ఇంట్లో ఘనంగా టీ పార్టీ ఇచ్చారు. అనంత్ బర్త్ డే కేక్ మీద ఉన్న నాలుగు కాండిల్స్‌నూ ఒక్క ఊపుతో ఆర్పేశాడు.

కెవ్వుమంది ఆహూతుల మధ్యలోంచి ఒక ఆడ కంఠం.

అందరూ అటు చూశారు. బుగ్గలు నొక్కుకుంటూ అంది శేష—"శుభమాఅని ఇంట్లో వండగ చేసుకుంటూ దీపాలు ఆర్పడమేమిటండీ అవశకునంగా?"

హాలంతా ఒక క్షణం నిశ్శబ్దంగా అయిపోయింది. బిక్క చచ్చిపోయారు డాక్టరు గారు. తరువాత ఎవరో ఏదో అన్నారు. కొంత సేపటికి అంతా ఆ నంగతి మరిచిపోయారు.

చలవతి మాత్రం ఆ అమ్మాయినే గమనించసాగాడు. ఆ అమ్మాయి వట్ల చలవతి చూపిస్తున్న శ్రద్ధకు నవ్వు వచ్చింది రామ్ కుమార్‌కు.

వళ్ళు బిగువున అన్నాడు—"ఆ అమ్మాయి అలా హాచ్‌మని పెద్దగా తుమ్మడం, డ్రింకంతా చీర మీద పారబోసుకోవడం చాలా నాచురల్‌గా ఉంది కదూ నీకు?"

"నవ్వేశాడు చలవతి - "కాదా మరి! తుమ్మితే, దగ్గితే సారీ చెప్పటాలూ, కన్న తల్లి కాఫీ ఇస్తే, అన్నం వడ్డిస్తే థాంక్స్ చెప్పడాలూ విని విని బోర్ కొట్టింది. ఈ కాన్వెంట్ చదువులు వద్దు బాబోయ్ వద్దు అనిపిస్తోంది. ఆ అమ్మాయి ప్రవర్తన చూడు ఎంత నహజంగా ఉందో! అనలు మనిషిని చూడు! వల్లెటూరి అమాయకత్వంతో, ముద్దబంతిలా ఎంత అందంగా ఉందో... ఆ కనుబొమలు చూడు, ఎంత దట్టంగా ఉన్నాయో, వాటి మధ్య ఆ కుంకుమ బొట్టు చూడు, ఎలా వెలిగిపోతోందో..."

మధ్యలో అడ్డు తగిలాడు రామ్ కుమార్. "ఇక ఆవు బాబూ నీ వర్ణన. ఎవరైనా వింటే మక్కెలు విరగతంతారు."

అలా అన్నాడే గాని, అతనే ఆ అమ్మాయి వివరాలు సేకరించుకు వచ్చాడు. శేష ఒక వల్లెటూళ్ళో వుట్టి పెరిగింది. అక్కడే టెన్త్ క్లాస్ పానయింది. కుల గోత్రాలు కూడా నరిపోయాయి - ఎగిరి గంతేశాడు చలవతి. రామ్ కుమార్‌నే రాయబారానికి వపాడు.

** ** **

మరునటి నెలలోనే వెంకటా చలవతికి, శేషకు నిరాడంబరంగా వధువు ఇంట్లో పెళ్ళి అయిపోయింది. శేష కాపురానికి వచ్చింది. రోజులూ, నెలలూ గడిచిపోతున్నాయి.

శేష మడి కట్టుకుని వంట చేసే వద్ధతి, పెద్ద వాళ్ళకు సేవ చేసే వద్ధతీ చూసి అమితంగా ఆశ్చర్యపోయాడు రామ్ కుమార్. చలవతి అభిప్రాయాలన్నీ నరైనవే, అతను చాలా ఉత్తమమైన వని చేశాడు అన్న నిర్ణయానికి వచ్చాడు.

చలవతి బెంగ తీరింది కనుక, తీర్థ యాత్రలకు బయలుదేరారు ముగ్గురాడవాళ్ళూ. ఒంటరిగా ఉండడానికి శేష ముందు గునిసినా, చేసేది లేక ఊరుకుంది. రోజులు గడిచిపోతున్నాయి. కొత్త దంపతులకు ఏకాంతం హాయిగా ఉంది.

శేష నంసారం చక్కగా దిద్దుకొస్తోంది. కాని, ఒక్క విషయంలో మాత్రం భార్యా భర్త లిద్దరికీ చుక్కెదురు అవుతోంది. ప్రతి వారినీ నమ్మేస్తుంది శేష. చలవతి ఎంత చెప్పినా అర్థం చేసుకోవడం లేదు.






పని మనిషి కొడుక్కి బాగా లేదని చెప్పి రెండు నెలల జీతం అడ్వాన్స్ అడిగితే ఇచ్చేసింది అది కాస్తా రెండో రోజు నుంచే పని మానేసింది. పైగా ఆ కొడుక్కి ఎలా ఉందోనని శేమ రెండు రోజులు దిగులుపడింది.

ఒక రోజు చలపతి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఇరుగూ, పొరుగూ అంతా చేరి ఉన్నారు. శేమ దీర్ఘాలు తీస్తూ శోకాలు పెడుతోంది. గాభరా పడ్డాడు చలపతి. తరువాత సంగతి తెలిసింది. శేమ కాలక్షేపానికి బయట నిలబడి ఉంటే - వీధిలో పోతున్న వాడెవడో మంచి నీళ్ళడిగాడట. వాణ్ణి ముందు గదిలో కూర్చో పెట్టి, ఫాన్ వేసి మంచి నీళ్ళు తేవడానికి లోపలికి వెళ్ళేసరికి వాడు ఆ గదిలో ఉన్న టేప్ రికార్డర్ కాస్తా పట్టుకెళ్ళాడు. గుండె గుభేలు మంది చలపతికి. వెయ్యి రూపాయల వస్తువు!

"ముక్కూ మొహం తెలియని మనిషిని ఇంట్లోకి పిలిచి మరీ మర్యాద చేయడానికి ఇదేమైనా వాళ్ళ పల్లెటూరనుకుందేమో!" ఎవరో గుసగుసగా అనడం, చలపతి చెవిన పడింది. అతని మొహం జేవురించింది.

"పోనీలే. ఇదీ ఒకందుకు మంచిదే. దీంతోనయినా శేమకు కాస్త బుద్ధొస్తుంది" అనుకుని చలపతి పోలీసు కంప్లెయింట్ ఇవ్వలేదు.